

# ఇది కథ కాదు

— ఈశ్వరి

కాలింగ్ బెల్ మోతవిని చదువుతున్న పుస్తకం పక్కన పడేసి విసుగ్గా లేచి వెళ్ళేను. పుస్తకం చదువుతున్నపుడు ఎవరేనా ఆటంకపరిస్తే నాకు చాలా చికాకు. ఇంట్లో నేను కాక ఇంకా ఎవరేనా వుంటే వాళ్ళ మీదకి ఇలాంటి పనులు నెట్టేద్దు నేమో కాని ఈ ఇంటికి ఏకైక నిర్వాహకురాలిని నేను. ఆపకుండా అదే పనిగా బెల్ నొక్కుతున్న వ్యక్తి మీద నాకు పీకలదాకా కోపం వచ్చింది. దభాలుమని తలుపు తీసేను. ఎదురుగా రాజు. నిశ్చేష్ఠురాలినయిపోయేను.

"అదేమిటలా చూస్తున్నావు? నేను ఎవరో గుర్తు రావడం లేదా?" నవ్వుతూ అన్నాడు. ఎందుకో ఆ నవ్వు అసహజంగా వుందనిపించింది.

నేనేమీ సమాధానం చెప్పలేదు. నేను రమ్మన కుండానే లోపలకి వచ్చి సోఫాలో కాలుమీద కాలు వేసుకుని కూర్చున్నాడు.

"కొంచెం మంచినీళ్లిస్తావా?" ఇల్లంతా నాలుగు వేపులా కలయజూస్తూ అడిగాడు. నేను మంచి నీళ్ళు తీసుకొచ్చి ఇచ్చేను.

"మీ ఆయన బాగానే సంపాదిస్తున్నట్టున్నాడే?" అన్నాడు కనుబొమ్మలు ఎగరేస్తూ.

ఇంక నాకు కోపం ఆపుకోవడం అనవసరం అనిపించింది.

"మా ఆయన సంపాదనతో నీకేంపని గాని, నువ్వొచ్చిన పనేమిటి? అసలెందుకొచ్చేవు?" అన్నాను కోపంగా.

"అలా అన్నావు బావుంది. ఎంతయినా మనది పాత పరిచయం కదా! అంత తొందరగా ఎలా మరచి పోగలం చెప్పు. నిజం చెప్పు నీకు మాత్రం నేను జ్ఞాపకం రాలేదూ?"

"మిష్టర్ రాజూ! పిచ్చి పిచ్చిగా మాట్లాడకు. నిన్ను జ్ఞాపకం చేసుకోవలసినంత ఖర్మ నాకేం పట్ట లేదు. మర్యాదగా వెళ్లు."

"వెళ్ళిపోతాను. నేనొచ్చిన పనయితే వెళ్ళిపో డానికి నాకేం అభ్యంతరం లేదు." అన్నాడు నింపాదిగా సిగరెట్టు వెలిగిస్తూ.

"ఏం పని?"

"నాకో నాలుగు వేలు అర్జంటుగా కావాలి?"

"అయితే" అయోమయంగా అడిగాను.

"ఆ డబ్బు నువ్వివ్వాలి"

"నీకేం మతిపోలేదుకదా. నేనెందుకిస్తాను? అయినా అంత డబ్బు నాదగ్గరుండొద్దూ? ఉంటే మాత్రం నీకెందుకివ్వాలి?"

"నీ దగ్గర డబ్బు వుండే వుంటుంది. ఇకపోతే ఎందుకివ్వాలీ అంటావా? నీ ఈ శాంతి సౌఖ్యం మేడ, కారు ఇలాగే ఎపుడూ వుండాలంటే ఇచ్చి తీరతావు."

"రాజూ!" ఎంత గట్టిగా అరిచానో నాకే తెలీదు.

"డార్లింగ్ ! అంత గట్టిగా అరవకు. అరిస్తే నీకే నష్టం. నీ స్వహస్తాలతో రాసిన ప్రేమలేఖ నా దగ్గర ఇంకా సజీవంగానే వుందని నువ్వు మరచిపోయినా, నేను జ్ఞాపకం చేద్దామని వచ్చేను. నాకు డబ్బు అవసరం. నీకు పరువు అవసరం. రేపు సాయంత్రం సరిగ్గా నాలుగింటికి వస్తాను. డబ్బు రడీగా వుంచు. లేకపోతే ఎల్లుండి పొద్దున్న నేనే మీ ఆయనకి ఇస్తాను.

ఎంత మంచి మగాడికయినా పెళ్ళాం ఇంకో మగాడికి ప్రేమలేఖ రాసిందంటే గుండె కలుక్కుమంటుంది. ఆ తర్వాత నీ పని హుళక్కి అంటుంది ఆలోచించుకో." వేగంగా వెళిపోతున్న రాజు వేపు పిచ్చిగా చూస్తూండిపోయేను.

❋

నా మెదడు మొద్దు బారిపోయింది. తెలిసీ తెలీని వయసులో చేసిన తప్పు నా జీవితానికి శాపంగా మారబోతోందా ? ఈ దుర్మార్గుడు నిజంగా ఆయనకి ఉత్తరం ఇస్తే? ఆయన నిజంగా నన్ను వెళ్ళగొడతారా ? పోనీ డబ్బు ఇచ్చేస్తే ? ఆ తర్వాత మాత్రం నన్ను బెదిరించడని నమ్మకమేమిటి ?

కాలేజీలో చదివేటప్పుడు కావాలని స్నేహం చెయ్యడానికి కుక్కలా వెంటబడి వెంటబడి పరిచయం చేసుకుని ప్రేమిస్తున్నట్టు నటించి ప్రేమలేఖలనే పేరుతో పైత్యపు లేఖలు తెగరాసి నన్ను కాస్త ప్రలోభపెట్టేడు. ఏ దుర్ముహూర్తంలోనో నేను కూడా అతనికి ఒక ఉత్తరం రాసేను. తీరా పెళ్ళి విషయం ఎత్తేసరికి పాతికవేలు నా పాట అన్నాడు. అసహ్యం వేసి వాడు రాసిన లేఖ లన్నీ చింపి పారేసేను. కాని నేను రాసిన ఉత్తరం ఒకటి వాడి దగ్గరుందని మరచిపోయేను.

ఆ తర్వాత ఈయనతో నా వివాహం అయిపోయింది. పెళ్ళి వేళకు ఈయనది చాలా చిన్న బిజినెస్. కాని కాలంతో పాటే అదృష్టం కూడా కలిసొచ్చి ఈనాడు ఒక స్థాయికి చేరుకున్నాం, ప్రశాంతంగా సాగిపోతున్న మా సంసారంలో వీడు రాహువులా ప్రవేశిస్తాడా ?

ఎందుకో నాకు రాజు ద్వారా ఈ విషయం మా వారికి తెలిసేకంటే నేనే చెప్పడం మంచిదని పించింది.

అవును. నేనే చెపుతాను. ఆ తర్వాత వారే నిర్ణయిస్తారు ఏం చెయ్యాలన్నది.

గట్టిగా నిర్ణయించుకుని లేచేను. పిల్లలు వచ్చే వేళయింది. వంట ప్రయత్నం చెయ్యాలి.

❋

అందరి భోజనాలు అయిపోయేయి. పిల్లలు వాళ్ళ గదిలో పడుకున్నారు. ఆయన ఏదో పత్రిక తిరగేస్తున్నారు. నాకు చాలా ఆందోళనగా వుంది. చెప్పడమా ? మానడమా ? పోనీ డబ్బిచ్చి ఉత్తరం తీసుకుంటే ? ఎందుకో నా అంతరాత్మ ఒప్పుకోవడం లేదు-వారికి తెలీకుండా ఈ పని చెయ్యడానికి. సర్దిందే మళ్ళీ సర్దుతూ కాలుగాలిన పిల్లిలా తిరుగుతున్నాను. ఏం చెయ్యాలి ? గడచి పోతున్న కాలం రాజుతున్న భయంకర దృశ్యానికి పునాదిలా వుంది. అంతలో ఆయనే దేముడిలా—

"రాధా ! కొంచెం మంచినీళ్ళు తీసుకురా. ఆ చేత్తోటే కొంచెం వక్కపొడి కూడా."

నెమ్మదిగా మంచినీళ్ల తీసుకెళ్ళి ఇచ్చేను.

"ఏం చేస్తున్నావు ఇంకాను ? అరె అదేం అలా ఉన్నావు ? జ్వరం కానీ రాలేదుకదా !" నుదిటి మీద చెయ్యివేస్తూ ఆందోళనగా అడిగేరు.

"తల పగిలిపోతోంది" నా కంఠం నాకే అదోలా ఉంది.





"లోధ్ర" టానిక్
వనితలకు మాత్రం!

ప్రకృతి సిద్ధమైన పద్ధతి ద్వారా ఆరోగ్యంగా ఉండడానికి
నెలలో ప్రతిరోజూ బాధలేని రోజుగా గడపడానికి
"లోధ్ర" టానిక్ తీసుకోండి! ఏ బాధా లేకుండా ఆరోగ్య
మయమైన జీవితాన్ని గడపండి.

78 సంవత్సరాల నుంచీ స్త్రీల విశ్వాసానికి
పాత్రమైన టానిక్.
"లోధ్ర" మందుల షాపులలో దొరుకుతుంది.

Sistas

ఉచితమైన వైద్య సలహాలకు క్రింది చిరునామాకు ఈ కూపనును
పూర్తిచేసి, మీ ఉత్తరంతోబాటు జతచేసి పంపండి.

పేరు : ____________________

చిరునామా : ____________________

____________________

____________________ PIN ________

కేసరి కుటీరం (ప్రై) లిమిటెడ్
27, వెస్ట్‌కాట్ రోడ్, రాయపేట, మద్రాసు-600 014
ఏజంట్లు: శీతారామ జనరల్ స్టోర్స్ ఏజన్సీస్, విజయవాడ, సికింద్రాబాదు.

"సరే. పడుకో. నేనింకా నీతో ఎన్నో చెబుదామనుకున్నాను." అన్నారు నీరు కారిపోతూ.

నేను నెమ్మదిగా ఆయన చదువుతున్న పుస్తకం మూసేసేను. స్టేండుకి నాలుగు అగరొత్తులు వెలిగించి గుచ్చేను. లైటు ఆర్పేసి బెడ్‌రూమ్ లైటు వేసేను. లేతనీలం రంగు గదంతా పలచగా వ్యాపించింది. ఆ కాంతిలో ఒకరి ముఖ భావాలు ఒకరికి స్పష్టంగా కనిపించవు. నాకు కావలసినది అదే. నేను మనసును అదుపులోకి తెచ్చుకుంటున్నాను.

"బాప్‌రే! ఈ రోజు నీ అంతట నువ్వు లైటు ఆర్పడం, అగరొత్తులు వెలిగించడం, ఏదో గుర్తుకు వస్తోందోయ్".

ఆయన కవ్వింపుకు నేను సిగ్గుపడే స్థితిలో లేను. మనసుకు ధైర్యం కల్పించడానికి ఇవి చేస్తున్నానని ఆయనకు తెలీదు.

"నేను మీతో మాట్లాడదామని వచ్చేను."

"చెప్పు. బజార్లోకి కొత్త చీరలు వచ్చేయా? కొత్త మోడల్ నగలా?"

"ఆడవాళ్ళకి అంతకు మించి ఆలోచనలు ఉండవనా మీ ఉద్దేశం?"

"చంపేవ్. ఇంతకు మించి అంటే వీటికయే ఖర్చుకన్నా ఎక్కువన్న మాట. కట్టుకున్నాక తప్పుతుందా మరి?"

ఇంత హాస్యంగా మాట్లాడే మనిషితో నేను ఏం చెప్పగలను? ఎలా చెప్పగలను? మళ్ళీ నెమ్మదిగా నాలో ఒణుకు వచ్చేస్తోంది.

"అదేమిటి? ఏదో చెబుతానని నిశబ్దంగా ఉండిపోయేవు?"

నేను గుండె రాయి చేసుకున్నాను.

"చూడండి. నేను చెప్పేది మీకు బాధ కలిగించవచ్చు. అయినా ఇందులో నా తప్పేం లేదు. ఏదీ దాచకుండా మీకు పూర్తిగా చెబుతాను. చదువుకునే రోజుల్లో రాజు అనే ఒక అబ్బాయికి నేనో ఉత్తరం రాసేను. ఆ రాస్కెల్ ఇప్పుడు వచ్చి నన్ను బెదిరిస్తున్నాడు."

ఆయన లేచి మంచం మీద నిటారుగా కూర్చున్నారు. నా గొంతుకలో ఏదో అడ్డు పడిపోయింది.

"ఎప్పుడు వచ్చేడు?" నేను ఎన్నడూ ఎరగనంత గంభీరంగా ఉంది ఆయన గొంతుక.

"సాయంత్రం"

"ఏమంటాడు?"

"నాలుగు వేలు ఇమ్మంటున్నాడు."

"ఇవ్వకపోతే?"

"ఆ ఉత్తరం మీకు చూపిస్తానంటున్నాడు.

"చూపిస్తే?"

"మీరు నన్ను రోడ్డు మీదకు ఈడుస్తారట" ఆ తర్వాత నాకు ఏం చెప్పాలో అర్థం కాలేదు. చాలాసేపు మా యిద్దరి మధ్య భయంకరమైన నిశబ్దం రాజ్యం చేసింది. ఆయన సిగరెట్టు మీద సిగరెట్టు కాలుస్తున్నారు. వారించడానికి నాకు ధైర్యం లేదు.

"మళ్ళీ ఎప్పుడొస్తానన్నాడు" చాలాసేపయిన తరువాత అడిగేరు.

"రేపు సాయంత్రం నాలుగు గంటలకు."

"సరే. పోయిపడుకో." ఇంక మాట్లాడటానికి ఏం లేదన్నట్టు దుప్పటి కప్పుకున్నారు. నేను నెమ్మదిగా పిల్లల గదిలోకి వచ్చి వాలిపోయేను. బరువుగా ఉండే గుండె తేలికయిపోయింది. అయినా ఈ తేలికతనం కూడా భరించలేనంత బాధగా ఉండెందుచేత?

❋

నిద్ర లేచేసరికి చాలా పొద్దెక్కింది, ఇల్లంతా నిశబ్దంగా ఉంది. అప్రయత్నంగా వాచీ వేపు చూసేను. ఎనిమిదిన్నర. బాప్‌రే పిల్లలు, స్కూలు. నేను బయిటకొచ్చేసరికి డ్రాయింగ్ రూములో ఆయన పేపరు చదువుతున్నారు. అలికిడి విని ఒకసారి తలెత్తి మళ్ళీ పేపరులో మునిగిపోయేరు. ఆ మొహంలో ఏ భావమూ లేదు. నా మనసు ఒక్కసారి కలుక్కుమంది.

"పిల్లలేరీ?"

"స్కూలుకి వెళ్ళేరు."

"ఎవరు తయారు చేసేరు?"

"నేనూ, పనమ్మాయీను."

"నన్ను లేపొచ్చుకదా!" నిష్ఠూరంగా అన్నాను.

"లేపొచ్చుకాని నువ్వు ఏ జ్ఞాపకాలలో తేలుతూ ఉంటావోనని."

గిరుక్కున వెనక్కి తిరిగివచ్చేసేను. ఆపుకుందామన్నా కన్నీళ్ళు ఆగలేదు. ఎంతైనా ఆయనా మగవాడేకదా! ఇక నుంచి మాటలతో ఈటెలు విసురుతారు కాబోలు. ఫ్లాస్కులో రడీగా ఉన్న కాఫీ తాగేను. ఏం జరుగుతుంది? నన్ను తిట్టొచ్చు కదా! తిట్టరేం? వారి మౌనం నాకు భరించరానంత వేదనగా వుంది. నేను ఆలోచనలలో మునిగి వుండగానే కారు హార్ను వినపడింది. పరిగెత్తుకుని

[లోకజ్ఞానం - సమాధానాలు]

1. అన్నా మల్హోత్ర, సి. బి. ముత్తమ్మ, కిరణ్ బేడి
2. జపానీయుల పుష్పాలంకరణ పద్ధతి.
3. జనరల్-ఎస్. హెచ్. ఎఫ్. జె. మానెక్‌షా.
4. వారు తాము నివశిస్తున్న దేశంలోని భారత దౌత్యకార్యాలయంలో భారతీయ పౌరసత్వాన్ని కోరుతూ తమ పేర్లు నమోదు చేసుకున్నట్లయితే భారతీయ పౌరులు కాగలుగుతారు.
5. కిర్క్ పాట్రిక్ మాక్‌మిలన్. స్కాట్‌లాండ్ దేశస్థుడైన ఇతడు 1839 లో తయారుచేసిన మొట్టమొదటి బైసికల్ దక్షిణ కెన్‌సింగ్టన్ (లండన్)లోని సైన్స్ మ్యూజియంలో భద్రపరచబడింది.
6. గల్ఫ్ ఆఫ్ మెక్సికో. ఫ్లోరిడా (అమెరికా) లోని కేప్‌సాబల్ నుంచి మెక్సికోలోని కాబో కెటాషి వరకు విస్తరించి వున్న ఈ గల్ఫ్ తీరం 3,100 మైళ్ళు వున్నది.
7. ఉత్తర ఆఫ్రికాలోని నిప్పుకోడి. అట్లాస్ పర్వత శ్రేణువులలోని సెనిగల్, సూడాన్, మధ్య ఇథియోపియా ప్రాంతాలలో నివశించే ఈ జాతి పక్షులలో మగపక్షి బరువు 345 పౌన్లు, ఎత్తు 9 అడుగులు, అయితే ఇవి ఎగరలేవు.
8. చైనాలో క్విన్ వంశానికి అంకురార్పణ చేసిన క్విన్ షి హువాంగ్ చక్రవర్తి చైనా దేశంలోని ఈ గోడని నిర్మించాడని చెప్పబడుతున్నది.
9. యూనివర్సల్ పోస్టల్ యూనియన్ స్థాపకుడు.
10. కాన్పూర్. ఈ జిల్లాని కాన్పూర్ నగరంగానూ, కాన్పూర్ దేహత్‌గానూ రెండు జిల్లాలుగా ఏప్రిల్ నెలలో విభజించారు. ఉత్తర ప్రదేశ్‌లో ఇప్పుడు మొత్తం 57 జిల్లాలు వున్నాయి.

వెళ్ళేను. ఎప్పుడు తయారయేరో అందులో కూర్చుని ఉన్నారు. నేను వచ్చిన సంగతి తెలిసినా నా వేపు చూడలేదు.

"మధ్యాహ్నం భోజనానికి రాను. నా కోసం చూడకు."

నాకు మాట్లాడటానికి అవకాశం యివ్వకుండానే వెళ్ళిపోయేరు.

అయిపోయింది. అంతా అయిపోయింది. నా చేతులతో నేను స్వయంగా వేసుకున్న శిక్ష యిది. ఆ నాలుగు వేలు వాడి మొహాన పడేసి ఆ ఉత్తరం తీసుకుంటే ఏ బాధా ఉండేది కాదు. ఆత్మవంచన చేసుకోలేక నిజాయితీగా వుంటే దానికి మనుషులిచ్చే విలువ ఇదా?

టైము దగ్గర పడుతోంది. ఆ రాక్షసుడు వస్తాడు. నేనివ్వనని చెప్పాలి. ఆయనకి రేపు ఉత్తరం యిస్తాడు. వారే చెబుతారు వాడికి సమాధానం.

కాలింగ్ బెల్ మోగింది. గబుక్కున వెళ్ళి తీసేను. ఎదురుగా వక్రంగా నవ్వుతూ రాజు. నన్ను తప్పించుకుని లోపలకు వచ్చి సోఫాలో కూర్చున్నాడు. ఎందుకేనా మంచిదని తలుపులు బార్లా తీసి ఉంచేను.

"అదేం? ఒక్కరోజుకే అంత డీలా పడిపోయేవు?" అన్నాడు వ్యంగ్యంగా నవ్వుతూ.

నాకు అసహ్యం వేసింది.

"ఏమిటి ఆలోచించుకున్నావు?" అన్నాడు తాపీగా కాలుమీద కాలు వేసి కూర్చుంటూ.

"ఆలోచించడానికి ఏం వుంది గనుక ఇందులో?" అన్నాను నిర్లక్ష్యంగా.


"అంటే నాలుగు వేలు ఇస్తున్నావా?"

"నాలుగు వేలు ఏమిటి?"

కోపంగా లేచి నిలుచున్నాడు.

"రాధా! తెలీనట్టు నటించకు. నేను నిన్న చెప్పిందంతా మరిచినట్టు నటించకు. నాలుగు వేలనగా నీకు ఎంత? ఎంతయినా నీ మాజీ ప్రియుడ్నికదా!"

"రాజూ!" నా శరీరం కోపంతో వణికిపోయింది. ఇంకా ఏదో అనబోతూండగానే వీధిలో కారు హార్ను వినబడింది. నా పంచప్రాణాలు ఎగిరిపోతున్నాయనిపించింది. ఆయన వచ్చి రాజుకి ఎదురుగా వున్న సోఫాలో కూర్చుని ఒకసారి




అమెరికాలోని కాలిఫోర్నియాలో ఇప్పుడు విడాకులు పుచ్చుకోవడం చాలా సులభం. పోస్ట్ ద్వారానే విడాకులు పుచ్చుకునే దశకి అక్కడ నాగరికత పరాకాష్ఠకు చేరుకుంది. లాయర్లు, కోర్టులు గొడవ లేకుండా హాయిగా ఇంటిపాటునే వుండి విడాకులు తీసుకునే ఈ విధానం అక్కడి కోర్టుల మీద వత్తిడి తగ్గిస్తుందని అంటున్నారు. వివాహమైన రెండేళ్ళలోగా భార్యాభర్తలు విడాకులు తీసుకోదలిస్తే ఈ విధానం వారికి ఉపయోగపడుతుంది. అయితే పోస్ట్‌ద్వారా విడాకులు పొందదలచుకున్న వారికి పిల్లలు ఉండకూడదు. మరీ ఎక్కువగా ఆస్థులు వుండకూడదు. వారు చేయవలసిందల్లా తమ కున్న ఆస్థిని పంచుకోడానికి ఒప్పందం చేసుకోవడం. పోస్ట్ ద్వారా దాఖలు చేసుకున్న ఆర్నెల్లకి వారికి పోస్ట్‌ద్వారానే విడాకులు మంజూరు చేయబడతాయి. ఇంతకీ ఇందుకు వారికయ్యే ఖర్చు – మన రూపాయల్లో చెప్పాలంటే నాలుగొందలు మాత్రమే!

తీక్షణంగా చూసేరు.

"కొంచెం మంచినీళ్ళు తీసుకురా." అన్నారు నా వేపుచూస్తూ, ఎలా తీసుకెళ్ళేనో నాకే తెలీదు.

"నేను రాధకి ఫ్రెండ్‌నండి, ఈ వూరు పని మీద వచ్చి ఒకసారి చూసి పోదామని వచ్చేను." తడబడుతూ అంటున్న రాజును చూసి మనిషి ఎన్ని రంగులు మార్చగలడా అని ఆలోచిస్తున్నాను.

"మరి మా ఇంట్లో దిగకుండా ఎక్కడో దిగేరేమిటి? పోనీ ఈపూట వుండండి"

ఏమిటి? ఏమయింది ఈయనకి?

"అబ్బబ్బే, వద్దండి."

"పోనిండి. మీరొచ్చిన పనయిందా?"

"ఇంకా అవలేదండి. ఇవాళ అయిపోతుందనుకున్నాను, కాని ఇంకా రెండు రోజులుండాల్సి వచ్చేటట్టుంది" అతి వినయంగా అన్నాడు.

"నిన్న మీరేదో రాధ రాసిన ఉత్తరానికి నాలుగు వేలు ఇమ్మన్నారుట. లేకపోతే నాకు చూపిస్తానన్నారట. చూడండి వ్యాపారం చెయ్యాలన్న ఉద్దేశం ఉండటం మంచిదే గాని దానికి పెట్టుబడి ప్రేమ లేఖలు కాదు. నువ్వు నాకు చూపించినా చూపించక పోయినా రాధ నీకు ఒక్క పైసా కూడా ఇవ్వదు. నువ్వూహించినట్టు నేను రాధని నడిరోడ్డు మీదకు తోలను. కాస్త హాస్పటల్‌కి వెళ్ళి బ్రెయిన్ వాష్ చేయించుకో. నాకు ఈ ఊళ్ళో పోలీసు బలగం చాలా వుంది. మళ్ళీ ఈ చుట్టుపట్ల కనబడ్డావంటే పరిస్థితి తీవ్రంగా వుంటుంది. మరి వెళ్ళు. మేము సినిమాకి వెళ్ళాలి."

తడబడుతూ వెళ్ళిపోతున్న రాజు నా కళ్ళకి మసక మసకగా కనపడ్డాడు. ఆయన లేచి నెమ్మదిగా నా దగ్గరకు వచ్చారు. ఇప్పుడు నా లెంపలు వాయిస్తారా?

దించుకున్న నా మొహాన్ని ఎత్తి ఆయన అన్నారు.

"పిచ్చిగా ఆలోచించకు. వేగరం వెళ్ళి తయారవు. పిల్లలొచ్చేక సినిమాకు వెళ్ళి అట్నుంచటే హోటలుకి వెళ్ళి భోంచేసి వద్దాం. నీ మీద నాకు కోపం లేదనుకోకు, పీకదాకా వుంది. ఎందుకో తెలుసా?"

నేను మౌనంగా చూస్తూ నిలబడ్డాను.

"పెళ్ళయి ఎనిమిదేళ్ళయింది. ఒక్కనాడేనా నాకు ప్రేమలేఖ రాసేవా? ఈసారి నేను టూర్‌కి వెళ్ళినపుడు నిన్ను తీసికెళ్ళను. అప్పుడు తప్పకుండా రాయాలి తెలుసా?"

తేలికగా ఆయన నవ్వుతూండటం చూసి నేను నిశ్చబ్దంగా నిట్టూర్చేను. □